

మీ జీకే.. ఏకేనా?

# కరెంట్ మీటర్

**1** బ్రెజిల్ దేశానికి చెందిన ఓ జంట భూమ్మీద అతి పొట్టిదైన జంటగా గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో చోటు దక్కించుకుంది. వారి పేర్లేంటి?

**2** దక్షిణాఫ్రికా పార్లమెంట్ ఎన్నికల్లో ఆఫ్రికన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ విజయం సాధించింది. ఈ పార్టీకి చెందిన నాయకుడు రెండోసారి ఆ దేశానికి అధ్యక్షుడిగా ఎన్నిక య్యారు. ఆయన ఎవరు?

**3** ఇంగ్లండ్ క్రికెట్‌కు విశేషమైన సేవలు అందించినందుకు గాను బ్రిటిష్ ఎంపైర్ ఆర్డర్ (ఎంబీఈ)లో సభ్యుడిగా అరుదైన గౌరవం దక్కించుకున్న స్టార్ క్రికెటర్ ఎవరు?

**4** హాలీవుడ్ దిగ్గజ నిర్మాణ సంస్థ యూనివర్సల్ పిక్చర్స్ నుంచి 'ద వైల్డ్ రోబోట్' అనే క్రేజీ మూవీ రాబోతున్నది. దీన్ని 2016లో బెస్ట్ సెల్లింగ్ బుక్ అయిన 'ద వైల్డ్ రోబోట్' ఆధారంగా నిర్మించారు. ఈ పుస్తకం రచయిత ఎవరు?

**5** భారత సైన్యం అమ్ముల పొదిలో మరో అస్త్రం చేరింది. నాగపూర్‌లోని సోలార్ ఇండస్ట్రీస్ తయారుచేసిన ఓ డ్రోన్ నాలుగున్నర కిలోమీటర్ల ఎత్తుకు ఎగరగలదు. శత్రుదేశాల రాడార్లకు చిక్కకుండా దాడులు చేయగలదు. జీపీఎస్ ఆధారంగా పనిచేసే ఈ డ్రోన్ పేరేంటి?

**6** 2024 టీ20 క్రికెట్ ప్రపంచ కప్ పోటీలను అమెరికా, వెస్టిండీస్ దేశాలు సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి. అయితే బౌలర్లకు స్వర్గధామంగా పేరొందిన న్యూయార్క్ నగరంలోని ఓ స్టేడియంను కట్టిన 106 రోజుల్లోనే కూల్చేస్తున్నట్టు వార్తలొచ్చాయి. దాని పేరేంటి?

**7** భారతీయ భాషల్లో అక్షర సేద్యం చేసినవారికి కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారాలు ప్రదానం చేస్తుంది. ఇటీవల నిజామాబాద్ జిల్లాకు చెందిన రమేశ్ కార్తీక్ నాయక్ సాహిత్య అకాడమీ 'యువ పురస్కారం–2024'కు ఎంపికయ్యాడు. ఏ రచనకు ఈ గౌరవం లభించింది?

**8** పగెంట్ అంతర్జాతీయ ఫిలిం ఫెస్టివల్‌లో ఉత్తమ డాక్యుమెంటరీ–2024 పురస్కారానికి తెలంగాణ నేపథ్యం ఉన్న 'యూనిటీ: ద మ్యాన్ ఆఫ్ సోషల్ జస్టిస్' డాక్యుమెంటరీ ఎంపికైంది. ఇది ఎవరి జీవితం ఆధారంగా నిర్మించారు?

**9** ఫిఫా ఫుట్‌బాల్ ప్రపంచ కప్ పోటీల తర్వాత అత్యంత ప్రజాదరణ పొందినవి ఐరోపా దేశాల మధ్య జరిగే యూరో కప్ పోటీలు. ఈ పోటీల్లో వరుసగా ఐదు ఎడిషన్లలో తన తొలి మ్యాచ్‌లన్నీ గెలిచిన తొలి జట్టుగా ఏ దేశం రికార్డు సాధించింది?

**10** భారత సాయుధ దళాల అధిపతిగా జనరల్ మనోజ్ చంద్ర శేఖర్ పాండే ఈ నెల 30న పదవీ విరమణ చేయనున్నారు. ఆయన స్థానంలో కొత్త ఆర్మీ చీఫ్‌గా ఎవరిని ప్రకటించారు?

























## జవాబులు

1. పౌలో గాబ్రియెల్ డ సిల్వ, కట్యుసియా లై హోషినో
2. సిరిల్ రామఫోసా
3. జో రూట్
4. ప్రముఖ ఇంగ్లిష్ రచయిత పీటర్ బ్రౌన్
5. నాగాస్త్ర– 1 (సూసైడ్ డ్రోన్)
6. నసావు క్రికెట్ స్టేడియం
7. ఢావ్లో కథల సంపుటి
8. ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ
9. ఇంగ్లండ్ ఫుట్‌బాల్ జట్టు
10. లెఫ్టినెంట్ జనరల్ ఉపేంద్ర ద్వివేది